హజ్ యాత్రికులకు వైద్య పరీక్షలు

గోల్కొండ: ఈ సంవత్సరం హజ్ తీర్థయాత్రకు ఎంపికైన వారికి గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో వ్యాక్సినేషన్, హెల్త్ క్యాంప్‌లో మంగళవారం 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యానిర్వహణ అధికారి సజ్జాద్ అలీ తెలిపారు. ఈ క్యాంప్ మొత్తం ఐదు రోజులు జరుగుతాయని, ప్రతిరోజు హజ్ కమిటీ వారు 123 మందికి ఈ క్యాంప్‌కు పంపుతున్నారన్నారు.

మజ్లిస్ నాయకులు క్రియాశీలకంగా ఉండాలి

గోల్కొండ: మజ్లిస్ నాయకులు క్రియాశీలకంగా ఉండాలని ఆ పార్టీ యువజన విభాగం నాయకుడు యాసర్ అర్ఫాత్ అన్నారు. షేక్‌పేట్ డివిజన్ మజ్లిస్ సీనియర్ నాయకుడు మహ్మద్ ముస్తాఫా మంగళవారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా యాసర్ అర్ఫాత్ మాట్లాడుతూ..వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు వ్యతిరేకిస్తూ గత వారం మజ్లిస్ దారుసలాంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ నిర్వహణలో మజ్లిస్ యువజన విభాగం కీలక పాత్ర పోషించిందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ నుంచి యువకులను ఎంపిక చేసి ఒక్కొక్కరికి ప్రభుత్వ కార్యాలయాల బాధ్యతలు అప్పగించడం జరుగుతందన్నారు. దీన్ని వల్ల సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా వెంట వెంటనే పరిష్కారం అవుతున్నాయన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

గోల్కొండ: కార్వాన్ నియోజకవర్గంలో దోమలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. మంగళవారం గోల్కొండ శాతం చెరువు వద్ద బల్దియా మలేరియా విభాగం వారు డ్రోన్ ద్వారా దోమల మందు పిచికారీ చేస్తున్న పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డ్రోన్ ద్వారా దోమల మందు పిచికారీ చేయడానికి సరైన సిబ్బందిని నియమించాలన్నారు. కేవలం శాతం చెరువులోనే కాకుండా హెచ్‌ఎండీఏ చెరువు, గోల్కొండ కందకాలు, హకీంపేట్ బుల్కాపూర్ నాలా తదితర ప్రాంతాల్లో సైతం దోమల నివారణ మందు పిచికారీ చేయాలని సూచించారు. సాయంత్రం వేళల్లో బస్తీలు, కాల నీల్లో దోమల నివారణకు దోమల మందును స్ప్రే చేయాలన్నారు.

అక్రమ నిర్మాణాలపై కొరడా

ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో పలు నిర్మాణాల కూల్చివేత



అక్రమ షెడ్‌లను తొలగిస్తున్న దృశ్యం



మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్, ఇందిరా గాంధీ హౌసింగ్ సొసైటీలో మంగళవారం అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. అక్రమంగా వెలుస్తున్న షెడ్‌లపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదులపై స్పందించిన అధికారులు మంగళవారం ఉదయం కూల్చివేతలు చేపట్టారు. సర్వే నెంబర్ 168 నుంచి 178లో అక్రమంగా వెలిసిన పలు షెడ్‌లను నేల మట్టం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ షెడ్‌లను నిర్మించుకుని వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. వీటిని గుర్తించిన అధికారులు భారీ బందోబస్తు మధ్య మూడు జేసీబీలతో కూల్చివేతలను చేపట్టారు.

అక్రమ నిర్మాణాలను ఉపేక్షించం
సర్కిల్ ఉపకమిషనర్ రవికుమార్



రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను సహించేది లేదన్నారు. గత కొన్ని నెలలుగా అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందడంతో టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి కూల్చివేతలు చేపట్టామన్నారు. ఇందులో ఐదు నిర్మాణాలను కూల్చివేశాం. ఇకపై ఇందిరాగాంధీ సొసైటీలో ఎవరైనా అక్రమ షెడ్లను ఏర్పాటు చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

ఇంద్రారెడ్డి హయాంలోనే జిల్లా అభివృద్ధికి బాటలు


గండిపేటలోని ఇంద్రారెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించిన విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు


కిస్మత్‌పూర్‌లో నివాళులర్పిస్తున్న కార్తీక్‌రెడ్డి తదితరులు

మణికొండ: రాజకీయాలకు అతీతంగా రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి బాటలు వేసిన ఘనత స్వర్గీయ ఇంద్రారెడ్డికి దక్కుతుందని బీఆర్ఎస్ నార్సింగి మున్సిపల్ అధ్యక్షుడు కె. విష్ణువర్ధన్‌రెడ్డి, మణికొండ అధ్యక్షుడు డి.సీతారాం అన్నారు. మంగళవారం మాజీ మంత్రి, స్వర్గీయ ఇంద్రారెడ్డి 25వ వర్ధంతిని పురస్కరించుకుని గండిపేట, కిస్మత్‌పూర్ గ్రామాల్లోని ఆయన విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా ఎదిగి, రాజకీయాల్లోకి వచ్చి రాష్ట్ర హోంమంత్రిగా పనిచేసిన ఘనత ఇంద్రారెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్ర సాధనకు ప్రత్యేక పార్టీని ఏర్పాటు చేసి అందరికంటే ముందే ఉద్యమానికి ఊపిరి పోసిన నాయకుడు ఇంద్రారెడ్డి అన్నారు. అలాంటి నాయకుడి అడుగుజాడల్లో నడిచిన వారే నేడు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్లన్లు, సర్పంచ్‌లు, ఎంపీపీలుగా ఉన్నారన్నారు. పార్టీలు వేరయినా ఆయనను రాజకీయ గురువుగా భావించే వారు అన్ని పార్టీల్లో ఉన్నారన్నారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పి. కార్తీక్‌రెడ్డి, మాజీ మంత్రి సబితారెడ్డిలతో కలిసి చేవెళ్ల మండలం, కౌకుంట్ల గ్రామంలోని ఇంద్రారెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పించారు.

శంషాబాద్ రూరల్‌లో..

స్వర్గీయ ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలంలోని పాల్మాకులలోని ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్ రావు, నాయకులు లక్ష్మణ్‌నాయక్, మహేందర్‌నాయక్, గూడెపు అశోక్, ఆంజనేయులు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం

బండ్లగూడ: స్వర్గీయ ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయమని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దర్గాఖలీజ్‌ఖాన్‌లోని ఇంద్రారెడ్డి విగ్రహం వద్ద ఆయన వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కార్తీక్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు నాగరాజు, మాజీ కార్పొరేటర్లు రవీందర్‌రెడ్డి, రాము పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు చేయాలి


నార్సింగిలో ఆందోళన చేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు

మణికొండ: ఆస్తుల రిజిస్ట్రేషన్‌లను కొత్తగా వచ్చిన స్లాట్ బుకింగ్ పద్ధతిలో కాకుండా పాత పద్ధతిలోనే చేయాలని డాక్యుమెంట్ రైటర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వారు నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలోని గండిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొత్తగా వచ్చిన స్లాట్ బుకింగ్ పద్ధతి ద్వార రోజుకు 48 మాత్రమే డాక్యుమెంట్‌లు మాత్రమే రిజిస్టర్ అయ్యే పరిస్థితి ఉందన్నారు. పాత పద్ధతిలో నార్సింగి కార్యాలయంలో రోజుకు వంద డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగాయన్నారు. తక్కువ డాక్యుమెంట్‌లు, స్లాట్ బుకింగ్‌లతో డాక్యుమెంట్ రైటర్లు ఉపాధి కోల్పోతారన్నారు. ఇకనైనా ప్రభుత్వ దిగి వచ్చి పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్లు పరమేశ్, పాండు, కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజేందర్, జాకీర్, శంకర్, భారీ తదితరులు పాల్గొన్నారు.

ఆప్కో కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి


ఆప్కో కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి: ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి రోజు కాలనీలు, బస్తీలలో పర్యటించనున్నట్లు రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని ఆప్కో కాలనీలో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలో అర్థాంతరంగా నిలిచిన రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. బస్తీ దవాఖానాలో ప్రహరీ, టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలన్నారు. మహిళా సంఘం కమిటీ హాల్ నిర్మాణం కోసం అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లతో మాట్లాడి అధికారులు వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ నర్సింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ హరీష్, సురేష్, రవికుమార్, స్వామి, లక్ష్మణ్, తిరుపతమ్మ, పారిజాతం, లక్ష్మీ, వెంకటేష్, ఎల్.వి.రెడ్డి, కృష్ణారెడ్డి, తలారి చిన్నా, పాండు, అనిల్, శంకర్‌రెడ్డి, శేఖర్, జోష్వా తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర విధానాలతో రాజ్యాంగానికి ప్రమాదం



ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు

శంషాబాద్: కేంద్ర ప్రభుత్వ విధానాలతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని పీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ అన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్‌యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ' జైభీమ్.. జై బాపు.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా 18,19 వార్డులో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వ పాలనను ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్, జిల్లా అధికార ప్రతినిధి మైలారం సులోచన పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి


ఎమ్మెల్యేకు సమస్యలను వివరిస్తున్న వట్టినాగులపల్లి గ్రామస్తులు

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి గ్రామంలో సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ నాయకులు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ టి. మల్లేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శిశుపాల్‌సింగ్ నేతృత్వంలో పలువురు నేతలు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు ఐదు ఎకరాల భూమి కేటాయించాలని, 1వ వార్డులో కమ్యూనిటీహాల్ నిర్మాణానికి 300 గజాల స్థలం కేటాయించాలని కోరారు. గ్రామంలో రేడియల్ రోడ్డు విస్తరణలో భాగంగా గృహాలను కోల్పోయిన వారికి ఇంటింటికి ఒక ప్లాట్ కేటాయించాలన్నారు. సమస్యలను విన్న ఎమ్మెల్యే త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, అరుణ్‌కుమార్, లక్షణ్‌రెడ్డి, తారాసింగ్, చంద్రయ్య, సురేష్‌యాదవ్, మాణిక్యం, మల్లేష్‌ముదిరాజ్, యాదగిరి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే పేదల సంక్షేమం


ఖానాపూర్‌లో పాదయాత్రలో పాల్గొన్న అశోక్‌యాదవ్ తదితరులు

మణికొండ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడు కె. అశోక్‌యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్, గండిపేట గ్రామాలలో జై బాపు, జై భీం, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజలు సుఖ, సంతోషాలతో జీవిస్తారని, వారికి కావాల్సిన పథకాలు అందుతాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రాలు, దేశాన్ని జాగీరుగా భావించి కొందరికి, కొన్ని వర్గాలకే మేలు జరిగేలా పాలించాయన్నారు. అలాంటి పార్టీలకు రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో బీసీ కులగణనతో పాటు ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ టి. మల్లేష్‌ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ టి. కృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కిషన్, మాజీ సర్పంచ్‌లు గండయ్య, నర్సింహ, మాజీ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, నాయకులు గోపాల గణేష్, రాము, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థినుల ప్రతిభ


సానియా, బైపీసీ (987)


జెన్నీఫర్, బైపీసీ (986)


చందన, బైపీసీ (980)


ఇ-కె.అంజలి, ఎంపీసీ (850)

శంషాబాద్ రూరల్: ఇంటర్మీడియట్ పరీక్షల్లో మండలంలోని ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. పాల్మాకులలోని మోడల్ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థిని శరణ్య 979/1000 (ఎంపీసీ), జెన్నీఫర్ 986/1000 (బైపీసీ), శృతిసాహు 941/1000 (సీఈసీ), ఏ.పూర్ణేశ్వరి 809/1000 (ఎంఈసీ) మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో సిరి చందన 455/470 (ఎంపీసీ), ఈషా 423/440 (బైపీసీ), టి.కావ్య 462/500 (సీఈసీ), పి.స్పందన 363/500 (ఎంఈసీ) మార్కులు సాధించారు.

కేజీబీవీలో..

పాల్మాకులలోని కేజీబీవీలో రెండో సంవత్సరం విద్యార్థిని జె.అన్నపూర్ణ 948/1000 (ఎంపీసీ), కె.అంజలి 850/1000 (ఎంపీసీ), మొదటి సంవత్సరంలో భావన 402/440 (బైపీసీ), ఎస్.అఖిల 455/470 (ఎంపీసీ)లో మార్కులు సాధించారు.

మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్‌లో..

పాల్మాకులలోని మహాత్మ జ్యోతి బాపూలే బీసీ వెల్ఫేర్ సొసైటీకి చెందిన రాజేంద్రనగర్, మహేశ్వరం, మియాపూర్ కళాశాలల విద్యార్థినులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మహేశ్వరం కళాశాలలోని మొదటి సంవత్సరం ఎంపీసీలో జి.అనూష 467/470, కె.వర్షిణి 457/470, కె.అంకిత 455/470, బైపీసీలో డి.నిఖిత 431/470, బి.రాజేశ్వరి 428/470, ఎస్.బిందు 427/470, రెండో సంవత్సరం ఎంపీసీలో కె.మేఘన 982/1000, లహరి 977/1000, ఎం.సుష్మిత 953/1000 మార్కులు, బైపీసీలో సానియా 987/1000, జి.భవాని 983/1000, కె.పూజ 980/1000 మార్కులు సాధించారు. రాజేంద్రనగర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీలో కె.పూర్ణిమ 455/470, బైపీసీలో గౌతమి, బి.నిఖిత 435/470, ఏ.పల్లవిక 429/470, ఎ.వైష్ణవి 424/470, రెండో సంవత్సరం ఎంపీసీలో బి.శ్రీవాణి 972/1000, జి.ఆశమ్మ 969/1000, కె.ప్రీతి 948/1000, బైపీసీలో వి.మల్లిక 979/1000, ఎం.భ్రమరిక 946/1000, ఏ.శివాణి 940/1000 మార్కులు సాధించారు. రాజేంద్రనగర్ ఒకేషనల్ కళాశాలలో పీటీ-1లో బి.స్పందన 474/500, అనిత 469/500, పి.వరలక్ష్మీ 466/500 మార్కులు, పీటీ-2లో జి.గీతిక 952/1000, ఎం.వర్ష 944/1000, కె.సంధ్య 939/1000 మార్కులు సాధించారు.

మియాపూర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపీసీలో బి.హారిక 456/470, వి.శ్రావణి 454/470, బైపీసీలో బి.కీర్తన 426/470, వి.శివనందని 425/470, పి.ఐశ్వర్య 420/470 మార్కులు, రెండో సంవత్సరం ఎంపీసీలో ఆర్.కావ్య 971/1000, బి.పూజ 962/1000, బి.నందిని 938/1000, బైపీసీలో ఇ.చందన 980/1000, అంజలి 929/1000, కె.అనూష 909/1000 మార్కులు పొందారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల అధ్యాపక బృందం విద్యార్థినులను అభినందించారు.

విద్యా వలంటీర్ నియామకం

శంషాబాద్ రూరల్: మండలంలోని పెద్దషాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటీరు ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందజేసేందుకు మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ ముందుకు వచ్చారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా బోధనకు ఆటంకం కల్గకుండా ఉండేలా ఆయన వాలంటీర్‌కు వేతనం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన రెండు నెలల వేతనాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలరాజ్, ఉపాధ్యాయులు వందన, అశ్విని, మృదులత, తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను కేసు వాయిదా

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలో పెంచిన పన్నులపై హైకోర్టుకు వెళ్లిన మణికొండ వాసుల కేసు జూన్ 13కు వాయిదా పడింది. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో గత సంవత్సరం వరకు ఉన్న ఆస్తి పన్నులను ఎలాంటి నోటీసులు లేకుండా, మున్సిపల్ పాలకమండలి తీర్మానం లేకుండా ఐదు వందల రెట్లు పెంచడంపై మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఆల్ కాలనీస్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఫెడరేషన్‌తో పాటు మరో 14 మంది హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీంతో గత నెల వారి వద్ద నుంచి ఎలాంటి పెంచిన పన్నులు వసూలు చేయవద్దని తాత్కాలిక స్టే ఇచ్చిన కోర్టు మంగళవారం జరిగిన విచారణలో వారికి పూర్తి స్థాయి స్టే ఇవ్వటంతో పాటు కేసును జూన్ నెలకు వాయిదా వేసినట్లు పిటిషనర్ సుహాసిని తెలిపారు. ఇదే కేసులో మరికొంత మంది ఇంప్లీడ్ అయ్యి మొత్తం మున్సిపాలిటీ వ్యాప్తంగా పెంచిన పన్నుల వసూలును నిలిపివేయాలని కోర్టును కోరేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

ఇంటర్ ఫలితాల్లో పైన్ గ్రోవ్ విద్యార్థుల హవా

బండ్లగూడ: విద్యార్థులు కష్టపడి చదివితే తాము అనుకున్న ఫలితాలను సులభంగా సాధించగలరని పైన్ గ్రోవ్ కళాశాల డైరెక్టర్ సాంబ అన్నారు. మంగళవారం ఇంటర్ ఫలితాల్లో పైన్ గ్రోవ్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో కె.రష్మిత(994), నీరజా అక్షయ(994), లోచన సాగర్(993), ఎం.అస్మా(993), జి.రక్షితరెడ్డి(993), తనుజా(992), పి.ఆకాంక్ష(992), కీర్తనసాయి(992), శాన్వి(992), కె.అస్మితా(992), అంజన(991), కె.సంజన(990), సౌమ్య(990) మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో హారికారెడ్డి(467), సాయిప్రణీత, సుష్మిత, కల్పనారెడ్డి 466 మార్కులు సాధించారన్నారు. 12 మంది విద్యార్థులు 464 మార్కులు సాధించారన్నారు. ఇంత గొప్ప విజయాన్ని సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను ఆయన అభినందించారు. గత ఏడేళ్లగా తమ విద్యార్థులు ఏటా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. క్రమ శిక్షణతో కూడిన తమ అకడమిక్ ప్రోగ్రామ్, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఉత్తమ విద్యను అందిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మరింత మంచి మార్కులు సాధించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన ఆకాంక్షించారు.


కె.రష్మిత (994)


నీరజా అక్షయ (994)


లోచన సాగర్ (993)


జి.రక్షితరెడ్డి (993)

సత్తా చాటిన గురుకుల విద్యార్థినులు


మధుమిత(993)


హాసిని (991)


హర్షిత (993)


భావన (987)

మణికొండ: సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థినులు ఇంటర్ పరీక్షా ఫలితాలలో మెరుపులు మెరిపించారు. 99శాతం ఫలితాలను సాధించి తమకు తామే సాటిగా నిలిచారు. నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 39మందికి గాను 38మంది, బైపీసీలో 38 మందికి వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 39 మందికి వంద శాతం, బైపీసీలో 36 మందికి 35మంది ఉత్తీర్ణులయినట్లు ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు. మొత్తం 152 మంది పరీక్షకు హాజరుకాగా 150 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. అందులో మొదటి సంవత్సరం ఎంపీసీలో 460 మార్కులకన్నా అధికంగా 14 మంది, 400 మార్కుల కన్నా అధికంగా 19 మంది విద్యార్థినులు మార్కులు సాధించారన్నారు. బైపీసీలో 430 మార్కుల కన్నా అధికంగా 9మంది, 400 మార్కుల కన్నా అధికంగా 19మంది మార్కులు సాధించినట్లు వివరించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 900 మార్కుల కన్నా అధికంగా 32 మంది, 800 మార్కుల కన్నా అధికంగా ముగ్గురు, బైపీసీలో 900 మార్కుల కన్నా అధికంగా 27మంది, 800 మార్కుల కన్నా అధికంగా ఆరుగురు మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ముగ్గురు విద్యార్థినులు 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో వెయ్యి మార్కులకు గాను 987, బైపీసీలో వెయ్యి మార్కులకు గాను 993,991 మార్కులు సాధించి టాపర్‌లు నిలిచారన్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

పోరాటంతోనే సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నెలికంటి సత్యం

శంషాబాద్: బలమైన పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శంషాబాద్ పట్టణంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాల్గో మహాసభలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంవ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. పదేళ్లలో విపరీతంగా పన్నులు పెరిగాయన్నారు. కార్మికుల కనీస వేతనాలు, సౌకర్యాలు, చట్టాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారాయన్నారు. భవప నిర్మాణ కార్మికుల డిమాండ్లను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారమయ్యేంత వరకు ఏఐటీయూసీ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు, ఉప ప్రధాన కార్యదర్శులు ఎం. నరసింహ, పల్లా దేవేందర్‌రెడ్డి, గన్నారమేష్, ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంట పర్వతాలు, జిల్లా అధ్యక్షుడు కె. రామస్వామి, సామిడి శేఖర్‌రెడ్డి, దత్తునాయక్, కె.చందు యాదవ్, ఎస్.మల్లేష్, నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం పనులతో అవస్థలు


సమస్యలు తెలుసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

మణికొండ: అధికారులు, ప్రజాప్రతినిధుల జోక్యంతో కాంట్రాక్టర్లు నాణ్యత పాటించకుండా ఇష్టారాజ్యంగా పనులు చేపట్టడంతో కొన్నాళ్లకే డ్రైనేజీ, రోడ్లు శిథిలమయ్యాయని బీఆర్ఎస్ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు డి.సీతారాం అన్నారు. మంగళవారం ఆయన గుడ్‌మార్నింగ్ మణికొండ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని సెక్రటేరియట్ కాలనీ, వీధినెంబర్ 8లో పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెక్రటేరియట్ కాలనీలో రోడ్డు, డ్రైనేజీ లైన్ ఎగుడు, దిగుడుగా నిర్మించటంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. విద్యుత్ వైర్లు చేతికి అందే ఎత్తులో ఉండిడటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై పలు మార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. అమ్మవారి దేవాలయం వద్ద బార్, వైన్స్ షాప్‌లు ఏర్పాటు చేయటంతో సాయంత్రం సమయంలో ట్రాఫిక్ జాం అవుతుందన్నారు. వాటిని దూరంగా తరలించాలని ప్రజలు కోరారన్నారు. కాలనీలో పారిశుధ్య పనులు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారని, రోడ్ల పక్కన చెత్త పేరుకుపోయిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కె. ధన్‌రాజ్, జి.నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, బి.బాబు, జి.విఠల్, సుమనళిని, దేవేందర్, శ్రీనివాస్ చారి, రాజు పాల్గొన్నారు.